TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 119 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మార్చి 30, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## రాయలసీమకు గోదావరి జలాలు తరలిస్తా

- సీమను సస్యశ్యామలం చేసే పని చేపడతా
- మూడు రాజధానుల పేరుతో జగన్ మూడుముక్కలాట
- ఫ్యాన్‌ను ముక్కలు చేసి డస్ట్‌బిన్‌లో పడేయాల్సిందే
- బనగానపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు

నంద్యాల,మార్చి29(పీపుల్స్ మోటివేషన్):

రాయలసీమకు గోదావరి జలాలు తరలించి సస్యశ్యామలం చేస్తానని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుప్రకటించారు. ప్రజాగళం యాత్రలో భాగంగా శుక్రవారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం రోజున బనగానపల్లెకు రావడం సంతోషంగా ఉందని, జాతీయ స్థాయిలో ఏ పార్టీకి దక్కని స్థానం టీడీపీకే దక్కిందన్నారు. కృష్ణా జలాలు రాయలసీమకు అందించిన మహనీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. మూడు రాజధానులు చేశానని జగన్ నిన్న నంద్యాలలో చెప్పారు.. కర్నూలులో జుడిషియల్ క్యాపిటల్ ఎక్కడుందో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని, జగన్ పాలనలో అందరూ నష్ట పోయారని, పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచే ముఖ్యమంత్రి కావాలా?.. ఫ్యాన్‌ను ముక్కలు వేసి డస్ట్ బిన్‌లో పడేయాలని పిలుపిచ్చారు.



2

## ప్రజాజీవితంతో పెనవేసుకున్న ఎన్టీఆర్

- పేదల కోసం నిరంతరం తపించే తత్వం
- పేదల కోసం కిలో రెండు రూపాయల బియ్యం
- విపక్షాలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్
- వెన్నుపోటు రాజకీయాలతో శాశ్వతంగా కనుమరుగు

2



## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

## కేజ్రీవాల్‌కో.. ఆశీర్వాద్ దే

- వీడియో ప్రచారం ప్రారంభించిన భార్య సునీత

న్యూఢిల్లీ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :

మనీలాండరింగ్ కేసులో అరెస్టయి ఈడీకస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తరఫున 'కేజ్రీవాల్ కో ఆశీర్వాద్' ప్రచారానికి ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆమె ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తన భర్తకు మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. దేశంలోని అత్యంత అవినీతి, నియంతృత్వ శక్తులపై తన భర్త పోరాడుతున్నారని, ఆయనకు ఆశీస్సులు, ప్రార్థనల ద్వారా మద్దతివ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లిక్కర్ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మార్చి 1న అరెస్టయిన కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉండగా, ఏప్రిల్ 1వ తేదీ వరకూ ఆ కస్టడీని కోర్టు గురువారంనాడు పొడిగించింది. నేపథ్యంలో తాజా వీడియోను సునీతా కేజ్రీవాల్ విడుదల చేశారు. 'కేజ్రీవాల్ కో ఆశీర్వాద్ డ్రైవ్‌ను ఈరోజు నుంచి ప్రారంభిస్తున్నాం. ఈ నెంబర్‌కు మీ ఆశీర్వాదాలు, ప్రార్థనలు పంపించండి. కేజ్రీవాల్ గురువారంనాడు తన వాదనను కోర్టు ముందుంచారు. కోర్టులో ఆయన ఏదైతే చెప్పారో అది చెప్పడానికి చాలా ధైర్యం కావాలి. దేశంలోని అత్యంత శక్తివంతమైన అవినీతి శక్తులను ఆయన సవాలు చేశారు. నేను మీకు వాట్సాప్ నెంబర్-8297324624 ఇస్తున్నాను. కేజ్రీవాల్‌కు మద్దతుగా ఆయనను ఆశీర్వదించండి' అని ఆమె తన వీడియో సందేశంలో తెలిపారు.



## ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమే

- ఎన్టీఆర్ సేవచేసి నిరూపించారన్న బాబు
- పార్టీ ఆవిర్భావం సందర్బంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు

**అమరావతి, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయడమేనని ఎన్టిఆర్ నిరూపించారని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. డు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కార్యకర్తలు, నేతలకు ఎక్స్(ట్విటర్) వేదికగా చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదు.. ప్రజలకు సేవచేయడమని ఎన్టీఆర్ నిరూపించారని కొనియాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేడ్కర్, జ్యోతిబా ఫులే వంటి మహనీయుల స్ఫూర్తితో 1982లో ఇదే రోజున ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని ప్రకటించారని గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లాలనే ఉద్దేశంతో పార్టీ, ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇచ్చారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా టిడిపి కృషి చేస్తోందని అన్నారు. ఇక ముందూ ఇదే అంకితభావంతో బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తామని చంద్రబాబు తెలిపారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని పేర్కొన్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కదిరిలో నిర్వహించిన టిడిపి ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు పాల్గన్నారు. ఉండవల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన కుమార్తె, చంద్రబాబు భార్య భువనేశ్వరి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

- ఎన్టీఆర్ చిత్రపటానికి కనకమేడల నివాళి

**న్యూఢిల్లీ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ , కార్యాలయం సిబ్బంది పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కనకమేడల మాట్లాడుతూ..టీడీపీ స్థాపించి 43 ఏళ్లు అయ్యిందన్నారు. తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, నటరత్న ఎన్టీఆర్ అని తెలిపారు. తెలుగు ప్రజలందరికీ కనకమేడల శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన ఆరు నెలలు తిరగకుండానే అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్టీఆర్ సమాజమే దేవాలయమని పిలుపునిచ్చారని కనకమేడల పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రెండు రూపాయలకు కిలో బియ్యం ఎన్టీఆర్ ఇచ్చిన విషయాన్ని కనకమేడల గుర్తు చేశారు. రైతులకు 50 రూపాయలకు ఎన్టీఆర్ కరెంట్ అందించారని తెలిపారు. అనేక ఏళ్ల పాటు టీడీపీ అధికారంలో ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవలు అందించారన్నారు. కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వ ఏర్పాటులో ఎన్టీఆర్‌ది కీలక పాత్ర అని పేర్కొన్నారు. ఏపీలో కొన్ని దుష్ట శక్తులతో పార్టీ బలహీన పడిందని.. కానీ ఈ ఎన్నికల్లో టీడీపీ అధికారం చేపడుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధిస్తామన్నారు. టీడీపీ కేంద్రంలో కీలకపాత్ర పోషిస్తుందని కనకమేడల తెలిపారు.

## బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

**విజయవాడ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టీడీపీఅభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు వసంత పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, తెలుగుజాతి ఔన్నత్యం కోసం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన మహానేత ఎన్టీఆర్ అని వసంత కృష్ణ ప్రసాద్ కొనియాడారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు పునాదులు వేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. కిలో రెండు రూపాయలకు బియ్యం పథకం, పేదలకు పక్కా గృహాలు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన పేదల పక్షపాతిగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. మైలవరం నియోజవర్గ ప్రజల అండదండలతో 2019లో తొలిసారిగా శాసనసభలో అడుగుపెట్టానన్నారు. తాను అదే స్ఫూర్తితో మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం 2024లో తిరిగి పోటీ చేస్తున్నానని, తనని గెలిపించాలని వసంత విజ్ఞప్తి చేశారు.


## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

**తిరుమల, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

తిరుమల వేంకటేశ్వరుడిని పలువురు ప్రముఖులు శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎపి హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, తిరుపతి జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, తిరుపతి మాజీ ఎంపి గురుమూర్తి, తెలంగాణ ఎమ్మెల్యే వినోద్ కుమార్, తెలంగాణ బిసి కమిషనర్ చైర్మన్ కృష్ణమోహన్ రావు వెళ్లి తిరుమలలో మొక్కులు చెల్లించుకున్నారు. వీరితోపాటు ప్రముఖ తెలుగు సినిమా హాస్య నటుడు హీరో రాజేంద్ర ప్రసాద్, తిరుపతి ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, తిరుపతి ఫారెస్ట్ డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ ఉన్నారు.

# ప్రజాజీవితంతో పెనవేసుకున్న ఎన్టీఆర్





- పేదల కోసం నిరంతరం తపించే తత్వం
- పేదల కోసం కిలో రెండు రూపాయల బియ్యం
- విపక్షాలను ఏకతాటిపైకి తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్
- వెన్నుపోటు రాజకీయాలతో శాశ్వతంగా కనుమరుగు

**విజయవాడ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్టీఆర్ సినిమా తెరమీద కథానాయకుడు మాత్రమే కాదు. కొత్తతరం రాజకీయాలకి బాటచూపి ప్రజానాయకుడిగా విజయం సాధించాడు. ఆత్మగౌరవ నినాదంతో అధికారంలోకి వచ్చాక, తెలుగు వైభవం కోసం ఎంతగానో కృషి చేశాడు. నిర్ణయాలు తీసుకున్న తరవాత ఎంతటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గని పోరాట పటిమ ప్రదర్శించారు. తెరమీదే కాదు. నిజజీవితంలోనూ తన నాయకత్వ లక్షణాలు నిరూపించాడు. ప్రజాజీవితంలోకి చొచ్చుకుపోయాక ప్రజలతో అన్ని అని పిలుపించు కున్న మహనీయుడు ఎన్టీఆర్. పేదవాడి కష్టాలేమిటో తెలిసిన ప్రజానాయకుడిగా కీలక నిర్ణయాలు తీసుకు నేవాడు. పేదవాడికి అక్షరాలా ఉపయోగపడే పథకాలకి శ్రీకారం చుట్టాడు. రెండు రూపాయలకి కిలో బియ్యం ఆనాడు పేదల ఇంట్లో అన్నం పెట్టేదిగా నిలిచిపోయింది. పేదవాడి అవసరం తెలిసి తీసుకున్న నిర్ణయం కావడంతో ఆ పథకం జనం లోకి వెళ్లింది. వాళ్ల హృదయాలు కొల్లగొట్టింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఈ పథకాన్ని కొనసాగిస్తూనే రావడం ఎన్టీఆర్ పట్టుదలకీ ప్రజాసంక్షేమ దృష్టికీ నిదర్శనం. పేదలకి పూరి గుడిసెలో తాత్కాలిక నివాసాలో ఏర్పరచుకునేందుకు ప్రభుత్వం అంతో ఇంతో సాయం చేయడం ఆనవాయితీ. అయితే పేదవాడికి పక్కా ఇల్లు కట్టించాలన్న ఆలోచన ఎన్టీఆర్‌ది! ప్రతి మనిషికీ కూడూ గూడూ గుడ్డా అనే కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత పాలకుడికి ఉందన్న ఆదర్శాన్ని ఎన్టీఆర్ నమ్మాడు. అందుకే జనతావస్త్రాల్ని అందుబాటులోకి తెచ్చాడు. తెలుగు సంస్కృతికి ప్రతీకలుగా నిలిచే చీరలూ దోవతుల్ని సామాన్యుడికి చేరువ చేశాడు. మహిళలకి ఆస్తి హక్కు ఉండాలని చట్టం తెచ్చి వారికి అండగా నిలిచారు. తెలుగుగంగ ప్రాజెక్టులో రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చేందుకు పట్టుబట్టినా.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించినా ఆ ఘనత ఎన్టీఆర్‌దే. 1984 లో నాదెండ్ల భాస్కరరావు కొందరు ఎమ్మెల్యేల మద్దతుతో తానే ముఖ్యమంత్రిగా ప్రకటించుకున్నాడు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి ఈ చర్యకి అప్పటి గవర్నరు రాంలాల్ సహకరించాడు. అయితే ఈ హఠాత్పరిణామానికి రామారావు కుంగిపోలేదు. తిరిగి జనం లోకి వెళ్లాడు. జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాడు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో ఉద్యమం సాగించాడు. ఒక్క కాంగ్రెస్ చేసిన ఈ కుట్రని వ్యతిరేకించడంలో అన్ని పక్షాలూ ఎన్టీఆర్‌కి మద్దతునిచ్చాయి. సెప్టెంబర్ 16 నాటికి ఎన్టీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా పదవిని అధిష్ఠించాడు. ఆనాటి గవర్నర్‌గా వచ్చిన శంకర్ దయాళ్ శర్మ మళ్లీ ఎన్టీఆర్‌తో సిఎంగా ప్రమాణం చేయించాడు. నాదెండ్ల కుట్ర తరవాత శాసనసభలో తనకు తగ్గిన ఆధిక్యతను తిరిగి పొందాలనుకున్నాడు ఎన్టీఆర్. మార్చి 1985లో ప్రజలతీర్పు కోరుతూ మధ్యంతర ఎన్నికలకు వెళ్ళాడు. గతంలో కంటే ఎక్కువగా ఏకంగా 202 స్థానాల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చాడు. తొమ్మిదినెలల్లో పార్టీపెట్టి 199 సీట్లు సాధించడం ఒక ఘనత అయితే కూలిపోయిందనుకున్న ప్రభుత్వాన్ని అంతకంటే ఘనతరంగా తిరిగి పీఠం ఎక్కించడం మరో ఘనత. ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ 1989లో మాత్రమే ఓడిపోయింది. 1983, 1985, 1994లలో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. గెలిచిన 3 సార్లూ 200కిపైగా స్థానాలు దక్కించుకుంది. 1984, 1991 లోక్‌సభ ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలనూ గెలుచుకుంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా 1977 లో అఖండ విజయం సాధించిన జనతా పార్టీ 1980 మధ్యంతర ఎన్నికల్లో ఓటమి చవిచూసింది. ఎన్నో ఆశలు పెట్టుకున్న జనతాపార్టీ కుప్పకూలిపోవడం కాంగ్రెస్ వ్యతిరేక ప్రతిపక్షాలకి పెద్ద దెబ్బ. ఆ సమయంలో జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలు ఏకం కావడానికి ఓ వేదిక అవసరమయింది. వారందరినీ ఒక తాటిమీద నడిపించే నాయకత్వాన్ని ఎన్టీఆర్ భుజాలమీద వేసుకున్నాడు. 1987 లో నేషనల్ ఫ్రంట్ స్థాపించి విపక్షాలను ఏకతాటిపైకి నడిపించాడు. 1984 ఇందిరహత్య తరవాత పార్లమెంట్ ఎలక్షన్లలో దేశమంతగా ఇందిరా సానుభూతి పవనాలు వీచినా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం టీడీపీ హవాయే నడిచింది. పార్లమెంట్‌లో ఓ ప్రాంతీయ పార్టీకి ప్రధాన ప్రతిపక్షం హోదా దక్కడం కూడా గొప్ప విషయమే! 1995, ఆగస్టులో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోసి, వెన్నుపోటు ద్వారా వైస్రాయ్ గ్రంధాన్ని నడిపి చంద్రబాబు అధికారం హస్తగతం చేసుకున్నరు. ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించారు. ఈ క్రమంలో తీవ్రంగా కుంగిపోయిన ఎన్టీఆర్ మరణం విషాదంగగా మిగిలింది. తర్వాత టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబే దిక్కయ్యారు. 1999లో జరిగిన ఎన్నికల్లో వాజ్‌పేయ్ ఛరిష్మాలో..చంద్రబాబు బాబు సారథ్యంలోని టీడీపీ గెలిచింది. కానీ 2004లో ఓడిపోయింది.. వైఎస్ సిఎం అయ్యారు. అలాగే 2009లోనూ వైఎస్ గెలిచారు. అప్పట్నుంచి టీడీపీకి ఒడిదుడుకులు మొదలయ్యాయి. రాష్ట్ర విభజన తర్వాత 2014లో ఏపీలో టీడీపీ బిజెపితో జతకట్టి..మోడీ హవాలో అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు సీఎం అయ్యారు. 2019లో వైఎస్ఆర్‌సీపీ చేతిలో టీడీపీ ఓడిపోవాల్సి వచ్చింది. తెలంగాణలో దాదాపుగా పార్టీ కనుమరుగయ్యింది. పార్టీ గురించి చర్చించుకునే క్రమంలో టిడిపి ఉత్థానపతనాలను కూడా మననం చేసుకోవాలి. చంద్రబాబు తరవాత ఇప్పుడు లోకేశ్ పార్టీలో చక్రం తిప్పుతున్నారే తప్ప ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు ఎక్కడా చోటులేదు. పురంధేశ్వరి బిజెపిలో ఉన్నారు.

# రాయలసీమకు గోదావరి జలాలు తరలిస్తా

- సీమను సస్యశ్యామలం చేసే పని చేపడతా
- మూడు రాజధానుల పేరుతో జగన్ మూడుముక్కలాట
- ఫ్యాన్‌ను ముక్కలు చేసి డస్ట్‌బిన్‌లో పడేయాల్సిందే
- బనగానపపల్లి ప్రజాగళం సభలో చంద్రబాబు

**నంద్యాల, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

రాయలసీమకు గోదావరి జలాలు తరలించి సస్యశ్యామలం చేస్తానని తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుప్రకటించారు. ప్రజాగళం యాత్రలో భాగంగా శుక్రవారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ఆవిర్భావ దినోత్సవం రోజున బనగానపల్లెకు రావడం సంతోషంగా ఉందని, జాతీయ స్థాయిలో ఏ పార్టీకి దక్కని స్థానం టీడీపీకే దక్కిందన్నారు. కృష్ణా జలాలు రాయలసీమకు అందించిన మహనీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. మూడు రాజధానులు చేశానని జగన్ నిన్న నంద్యాలలో చెప్పారు.. కర్నూలులో జుడిషియల్ క్యాపిటల్ ఎక్కడుందో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని, జగన్ పాలనలో అందరూ నష్ట పోయారని, పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచే ముఖ్యమంత్రి కావాలా?.. ఫ్యాన్‌ను ముక్కలు వేసి డస్ట్ బిన్‌లో పడేయాలని పిలుపిచ్చారు. బనగానప్లలె ప్రజలను చూసి ఎండలే భయపడుతున్నాయని, భావి తరాల భవిష్యత్తుకు నాంది పలుకుతానని సభా వేదికగా చంద్రబాబు అన్నారు. కార్మికులకు పనులు దొరకడం లేదు... కార్పొరేషన్‌ల ద్వారా జగన్ ఏ ఒక్కరికీ పైసా ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీని చిత్తు చిత్తు చేయాలని శంఖారావం పూరించానన్నారు. కర్నూలు జిల్లాలో తాగడానికి కూడా నీళ్లు దొరకడం లేదని, జగన్ బస్సు యాత్ర తుస్ మందని, జగన్‌ను ఇంటికి పంపడానికి జనం సిద్దంగా ఉన్నారన్నారు. బాబాయ్ వివేకను చంపి.. చెల్లిని జైలుకు పంపించాలని జగన్ చూస్తున్నారని, బాబాయ్‌ను చంపిన దోషులకు టికెట్ ఇచ్చి వెంట తెచ్చుకుంటున్నారని, చంద్రబాబు విమర్శించారు. అడ్డంగా సంపాదించిన డబ్బును కంటైనర్‌లో తాడేపల్లికి తరలించారని, కంటైనర్‌లలో వంటసామాగ్రి, ఫర్నిచర్ అని వైసీపీ నేతలు అనడం సిగ్గుచేటన్నారు. తనది విజన్ అని... జగన్‌ది పాయిజన్ అని అన్నారు. తంగడంచ, ఓర్వకల్లు, బనవాసిలో అనేక పరిశ్రమలకు శంకుస్థాపన చేశానని.. వాటిని జగన్ ధ్వంసం చేశారన్నారు. మాదిగలకు న్యాయం చేసే బాధ్యత తనదని, వర్గీకరణకు ఎన్డీయే కూడా ఒప్పుకుందని చంద్రబాబు చెప్పారు. మూడు సిలిండర్లు ఇచ్చి దీపం పథకాన్ని వెలిగిస్తానని, బీసీలకు 50 ఏళ్లకే ఫించను ఇస్తానని స్పష్టం చేశారు. వాలంటీర్ల ఉద్యోగాలకు తనది గ్యారంటీ అని, వేతనాలు కూడా పెంచుతానన్నారు. జగన్ ఐదేళ్లలో రూ. 12 లక్షల కోట్లు అప్పు చేశారని, టీడీపీ మతసామరస్యానికి ప్రతీకని, ప్రతి ఒక్క మైనార్టీకి అండగా ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానప్లలెకు పట్టిన శని.. ఆ శనిని వదిలించుకోవాలన్నారు. బ్రహ్మంగారు కాలం జ్ఞానం రాసిన కొండను మింగిన అనకొండ కాటసాని రామిరెడ్డి అని విమర్శించారు. బనగానప్లలెలో నాపరాతి కార్మికులను ఆదుకుంటానని, బనగానప్లలె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డిని, నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు ప్రజలకు పిలుపిచ్చారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । మార్చి । 30 । 2024

జనరల్ న్యూస్ 03

# అంగరంగ వైభవంగా ఉరుసు మహోత్సవాలు








**కోడుమూరు, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

కోడుమూరు మండల పరిధిలోని వర్కూరు గ్రామంలో వెలసిన హజరత్ ఖ్వాజా హుశేన్ షాహ్ 61వ ఉరుసు మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి సన్నిధిలో పూలమాలలు, పూల చాదర్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, ఫకీర్లచే ఖవ్వలి కార్యక్రమాలను దర్గా కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. దర్గా ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈరోజు జరిగే జీయారత్ ఫాతిహాలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని దర్గా పీఠాధిపతులు శ్రీ సద్గురు క్వాజా సుభాన్ హుసేన్ దాస్ స్వాములవారు పేర్కొన్నారు . కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి గెలుపు కోసం కృషి చేస్తాం





- **బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున**

**నంద్యాల, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

రాయలసీమలో పెనుసంచనాలకు మారుపేరైన కుటుంబం బైరెడ్డి కుటుంబం. దశాబ్దాలుగా అధికారం దూరమైనా ప్రజల్లో చెక్కుచెదరని అభిమానాన్ని చూరగొన్న కుటుంబం బైరెడ్డి కుటుంబం. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి శబరి వీళ్ళను రాయలసీమలో ఒక బ్రాండ్ గా పేర్కొంటారు. నంద్యాల జిల్లా బిజెపి, టిడిపి, జనసేన కూటమి ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే.రాయలసీమలో ఎన్నో సంవత్సరాలుగా రాయలసీమ సమస్యలను పరిష్కరించుకుంటూ, పేద ప్రజలకు న్యాయం చేయాలని బైరెడ్డి కుటుంబం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో ప్రధాని పివి నరసింహారావుతో పాటు, ఎంతో మంది నంద్యాల నుండి హేమా హేమీలు పోటీ చేసి, సంచలనాలు సృష్టించారు. అలాంటి రాయలసీమ గడ్డ నంద్యాల అడ్డాలో మహిళా ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేసి మహిళల పట్ల తనకున్న నిబద్ధతను చాటారు. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ... రాయలసీమలో బైరెడ్డి కుటుంబానికి బ్రాండ్ ఇమేజ్ ఉంది అలాంటి బ్రాండ్ ఇమేజ్ ఉన్న, ప్రజా సంక్షేమం కోసం, ప్రజలకోసం అహర్నిశలు కృషి చేస్తున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కూతురు,రాజకీయ వారసురాలు బైరెడ్డి శబరి అక్కను మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిచేయడం జరిగింది. బిజెపి టిడిపి జనసేన త్రిముఖ కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి అక్క గెలుపు కోసం కృషి చేస్తాం. నంద్యాల జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరినీ కలుపుకొనిపోతూ శబరి అక్క భారీ మెజారిటీతో విజయం సాధించే దిశగా ఎన్నికల్లో పని చేస్తామని తెలిపారు. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. కేవలం 45 రోజుల్లో టిడిపి బిజెపి జనసేన త్రిముఖ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది. అంధకారంలోకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధి చెందాలి అంటే విజనరీ లీడర్, అపరచాణక్యుడు రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు వల్లే అవుతుంది కావున ప్రతి ఒక్కరూ త్రిముఖ కూటమి బిజెపి టిడిపి జనసేన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

## మర్యాద పూర్వకంగా ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరిని కలిసిన బిజెపి యువ నాయకులు

**అమరావతి, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఎన్నికల వేడి మొదలైంది అనే విషయం అందరికి తెలిసిందే. ఎన్నికల వేళ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో బిజెపి ఒంటరిగా పోటీ చేస్తుంది అని మీడియా వేదికగా హల్ చల్ చేసినప్పటికీ, ఎట్టకేలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి త్రిముఖ కూటమి బిజెపి, జన సేన మరియు టిడిపితో పొత్తుకు సిద్ధము అయి అధికార నియంతృత్వ పాలనను గద్దె దించడానికి సన్నద్ధం అవుతూ 6 ఎంపీ సీట్లు,10 ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేస్తూ కూటమి భాగస్వాములను గెలిపించే బాధ్యతను పార్టీ నాయకులు కార్యకర్తలు , శ్రేణులు తీసుకోవాలని ఏపీ ఎన్నికల ఇంఛార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్,ఏపీ బిజెపి పెద్దలు దిశా నిర్దేశనం చేశారు.బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ బిజెపి రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏపీ బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి అమ్మను మర్యాద పూర్వకంగా కలిసి ,శుభాకాంక్షలు తెలియచేసి శాలువాతో సత్కరించడం జరిగింది అని పేర్కొన్నారు.భవిష్యత్ లో డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో సముచిత స్థానం కల్పిస్తాం, బిజెపి పార్టీ బలోపేతం కోసం,2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పురంధేశ్వరి తెలిపారు. సివిల్స్ సర్వీసెస్ ప్రిపరేషన్ తర్వాత, గత 4 సంవత్సరాలుగా పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన నాకు తగిన గుర్తింపు బిజెపి పార్టీలో కల్పిస్తాం అని పురంధేశ్వరి ఆశీస్సులు ఇవ్వడం జరిగింది.సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ ప్రభుత్వ పరిపాలన విధానాలను మరియు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పరిపాలనపై చేసిన మీడియా డిబేట్స్ ను చూసి, భవిష్యత్ లో స్పోక్ పర్సన్ గా అవకాశం కల్పిస్తాం, తగిన గుర్తింపు ఇస్తామని పురంధేశ్వరి పేర్కొన్నారని మల్లికార్జున మీడియాతో తెలిపారు.భవిష్యత్ లో డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం కృషి చేయడమే కాకుండా, బిజెపి జెండా డోన్ గడ్డ పై ఎగరేసేలా సీనియర్ నాయకులు, యువకులను కార్యకర్తల్ని కలుపుకొని ముందుకు వెళ్తాను మా లాంటి ఉన్నత విద్యా వంతులకు,యువనాయకులకు అవకాశం ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరికి బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున కృతజ్ఞతలు తెలిపారు.



## పాణ్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు



**పాణ్యం, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):**

పాణ్యం పట్టణంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర అని ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని తెలుగు నాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గెలుపు దిశగా టిడిపి

- **టిడిపి లోకి రోజురోజుకు కొనసాగుతున్న వలసలు**
- **భూమా అఖిలప్రియ గెలుపు ఖాయం**
- **50 వేల మెజారిటీ భూమా అఖిలప్రియ కే సాధ్యం**
- **ప్రజల మద్దతు టిడిపి వైపే**
- **టిడిపి మాజీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు**



**ఆళ్లగడ్డ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

గెలుపు దిశగా టిడిపి పార్టీ ముందుకు దూసుకెళ్తుందని, టిడిపి లోకి రోజురోజుకు కొనసాగుతున్న వలసలతో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం అయ్యిందని, భూమా అఖిలప్రియ గెలుపు ఖాయమని టిడిపి మాజీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందమూరి తారక రామారావు సేవల గురించి కొనియాడారు. అనంతరం టిడిపి మాజీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో టిడిపి గెలవబోతుందని, ప్రజా మద్దతు టిడిపి వైపే ఉందని చెప్పారు. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గెలుపు ఖాయమైందని, 50వేల మెజార్టీ తో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి గా చేసుకుందామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. భూమా అఖిలప్రియకు మంత్రి పదవి మరోసారి వరిస్తుందని చెప్పారు.అలుపెరుగని పోరాటంతో ఆరు మండలాలలో ఎండనక ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ ప్రేమ అభిమానాలు పొంది అత్యంత భారీ మెజార్టీతో భూమా అఖిల ప్రియ గెలవబోతుందని ఆయన అన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో నంద్యాల అభివృద్ధి శూన్యం : ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణానికి వైసిపి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పమని సీఎం జగన్ నీ అడిగితే చెప్పకుండా దాటేసి పోయాడని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ శుక్రవారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలకు పరిశ్రమలు గాని, ప్రాజెక్టులు గాని ఏర్పాటు చేయడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రారావు, ఏవిఆర్ ప్రసాద్ , తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఈనెల 30, ఏప్రిల్ 01 తేదీల్లో పిఓలు, ఏపీఓ లకు శిక్షణ కార్యక్రమాలు

- 5181 మంది పిఓలు, ఏపిఓలకు 4 సెషన్‌లలో ఎంఆర్సీ కన్వెన్షన్‌లో శిక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈనెల 30, ఏప్రిల్ 01 తేదీల్లో పిఓలు, ఏపీఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం మాన్ పవర్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్, ఈవీఎం నోడల్ అధికారులు, ఆర్వో లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 30, ఏప్రిల్ ఒకటవ తేదీల్లో పిఓలు, ఏపీఓలకు సుంకేసుల రోడ్ లోని ఎమ్మార్సీ కన్వెన్షన్ హాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. మొత్తం నాలుగు సెషన్లలో 8 నియోజకవర్గాలకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు.. 30వ తేదీన మొదటి సెషన్ లో మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాలకు, రెండవ సెషన్ లో ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాలకు, ఏప్రిల్ 1వ తేదీన మొదటి సెషన్ లో కోడుమూరు, ఆదోని నియోజకవర్గాలకు, రెండవ సెషన్ లో కర్నూలు, పాణ్యం నియోజకవర్గాలకు శిక్షణ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం పిఓలు, ఏపీవోలు 5357 మందిని నియమించగా, ఇందులో 176 మంది రిటైర్మెంట్ తదితర కారణాలవల్ల ఆర్డర్స్ సర్వ్ చేయలేకపోయామన్నారు.. మిగిలిన 5181 మందికి ఆర్డర్స్ సర్వ్ చేశామని, వీరికి 30, 01 తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నామని కలెక్టర్ తెలిపారు. ఆర్డర్స్ తీసుకున్న పీవోలు, ఏపీవోలు అందరూ తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు..హాజరు కాకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఏదైనా అనారోగ్య కారణాల వల్ల హాజరు కాకపోతే, మినహాయింపు కోరుతూ దరఖాస్తు అయినా పంపి ఉండాలన్నారు.. శిక్షణ లో తప్పని సరిగా అటెండెన్స్ తీసుకోవాలని, హాజరుకాని వారు ఉంటే, వారికి తదుపరి సెషన్కు హాజరు కావాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని తెలియజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..హెల్త్ గ్రౌండ్స్ లో మినహాయింపు కోరే వారికి డీఎంహెచ్ఓ,డీసీహెచ్సీ, స్పెషలిస్ట్ డాక్టర్ ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటుచేసి, స్క్రీనింగ్ చేస్తామని, నిజంగా ఆరోగ్యం బాగోలేకపోతే మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణలో ప్రతి సెషన్కు 90 టేబుళ్లు ఏర్పాటు చేయాలని, టేబుల్ కు 12 మంది చొప్పున కేటాయించి, ఈవీ ఎం ను ఏర్పాటు చేసి హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఇవ్వనున్నామన్నారు.. ప్రతి టేబుల్ కు ఒక ఇన్చార్జిను నియమించాలన్నారు.. సెక్టర్ ఆఫీసర్ ను గానీ, ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ ను గానీ, బిఎల్ఓను గాని ఇన్చార్జిగా నియమించాలని కలెక్టర్ సూచించారు.. శిక్షణలో ఊరికే చెప్పింది వినటం కాకుండా, వీడియోలను ప్రదర్శించి, తదుపరి 10 నిమిషాలు ఆ వీడియోలో చూపించిన విధంగా ప్రాక్టికల్ గా చేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..అలాగే తనతో సహా ఆర్వో లు అందరూ మాక్ పోల్, 17 సి,ఈ వీ ఎం యాక్సెస్ తదితర అంశాల మీద శిక్షణ ఇస్తారని తెలిపారు.. ఆ మేరకు ఆర్వో లు సిద్ధమై రావాలని కలెక్టర్ సూచించారు. ట్రైనింగ్ లో ట్రైనింగ్ మెటీరియల్, డమ్మీ పేపర్ సీల్స్, మాక్పోల్ స్లిప్పులు, పిఓ డైరీ తదితరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అయితే శిక్షణ అనంతరం వీటిని జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు.. లేకపోతే వీటిని అసలైనవిగా భావించే ప్రమాదం ఉందని కలెక్టర్ తెలిపారు..అలాగే ఈవీఎం లను జాగ్రత్తగా తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే ట్రైనింగ్స్ సందర్భంగా ప్రతి కాన్స్టెన్సీ కి ఒకటి చొప్పున పోస్టల్ బ్యాలెట్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులను ఆదేశించారు..అనంతరం కలెక్టర్ అందరు ఆర్వో లతో మాట్లాడారు. కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ ఎం ఆర్ సి కన్వెన్షన్ హాల్లో 90 టేబుళ్లు ఏర్పాటు చేశామని, ఒక్కొక్క టేబుల్ కు 15 కుర్చీలు వేశామని తెలిపారు.. స్టేజ్ మీద ప్రదర్శించే డెమోలను ఎల్ఇడి ల ద్వారా కూడా వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.. అలాగే మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, ఫుడ్ అరేంజ్మెంట్స్ చేశామని కలెక్టర్ కు వివరించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, డి ఆర్ ఓ మధుసూదన్ రావు,ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారులు సోమశేఖర్ రెడ్డి మారుతి ప్రసాద్ మాన్ పవర్ మేనేజ్మెంట్ అధికారులు దీప్తి, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**నర్సంపేట, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**







యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి నర్సంపేట ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. గెలిచాము అని గర్వపడవద్దు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి. ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి ఆని క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక వికాసానికి దోహద పడతాయని యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి ఆనిఅన్నారు.యువత కనబరిచిన ప్రతిభ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. నర్సంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు అన్నారు. ఈ క్రీడలలో విజయం సాధించిన వారికీ ప్రథమ బహుమతిగా 40వేల రూపాయల నగదును శీలం అయోధ్య జ్ఞాపకార్థం ప్రథమ బహుమతిగా షీల్డ్ ను అందజేయనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 17 వార్డ్ కౌన్సిలర్ గోల్య నాయక్,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూనె రంజిత్, యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, ప్రధాన కార్యదర్శి భవాని, శంకర్ యువ మోర్చా ఉపాధ్యక్షులు కోమల సప్తగిరి, పట్టణ ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి ఠాకూర్ , శివాంజనేయ సింగ్ ,కందికొండ శీను ,మద్దెల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులు ఠాకూర్, విజయ్ సింగ్, సామల ప్రవీణ్, కుమార్, వరంగంటి రాజ్, కుమార్ కోశాధికారి రవీంద్ర చారి ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్, ప్రధాన కార్యదర్శి నరేష్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వీపన గండ్లలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**మిడుతూరు, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలోని వీపనగండ్ల గ్రామంలోని సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తదనంతరం పట్టణం పురవీధుల గుండా పాటలు పాడుకుంటూ ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ యోహాను బాబు దైవ సందేశమిస్తూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం క్షమాపణ సందేశాన్ని అందించిన ప్రపంచంలోనే మానవాళికి గొప్ప బోధకుడు ఏసుక్రీస్తు అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ వైసీపీకి భారీ షాక్ ఎమ్మెల్యే కంచుకోటలో బీటలు

- వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన 100 వైసీపీ కుటుంబాలు.



**నంద్యాల /రుద్రవరం, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

యర్రకుంట్ల టౌన్ వైసీపీ వర్గానికి చెందిన వారు తెలుగుదేశం పార్టీ లోకి ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ సమక్షంలో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ. పార్టీలోకి చేరినవారు: నాగేశ్వర రావు, ఎం.నగేష్, సద్దాం (మాజీ సర్పంచ్ ), బాల స్వామి, వై.తిరుపతి, ఎం.శ్రీను మరియు వారి అనుచర వర్గం 100 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పాటు పార్టీ టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరభద్ర గౌడ్

**దేవనకొండ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**



తెర్నేకల్ గ్రామం నందు శుక్రవారం నాడు సంబరాలు జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నాలుగో జాబితాలో ఆలూరు నియోజకవర్గం టిడిపి టికెట్ వీరభద్ర గౌడ్ కి ఇవ్వడం జరిగింది. కావున ఈ సందర్భంగా తెర్నేకల్ గ్రామంలో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయ చిన్న రాముడు, బోయ కోలంట్ల తిమ్మప్ప వార్డ్ నెంబర్ అలవాల నాగేంద్ర పరమాల్ నాగేష్ గారు మంచాల చిన్న తిమ్మప్ప మంచాల వెంకన్న కురువ యూత్ లీడర్ మల్లికార్జున అలాగే టిఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి బోయ నవీన్ గ్రామ టిడిపి సంఘ నాయకులు యూత్ లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ మామయ్య సిద్ధం సభకు విద్యార్థి బస్సులు వాడటం సిగ్గు చేటు : రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ కోనేటి

- జగన్ మామయ్య మా విద్యార్థులు బస్సులు ఏవి
- జగన్ సిద్ధం సభకు విద్యార్థి బస్సులలో జనాలకు తరలింపు
- బస్సులు లేక గంటలపాటు మండుటీ ఎండలో విలవిలలాడిన విద్యార్థులు
- విద్యార్థుల పట్ల, ప్రజల పట్ల గాని ఏ మాత్రం బాధ్యత లేని అధికారులు
- ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వంపై ఉన్న ప్రేమ విద్యార్థులపై, ప్రజలపై లేదు
- అధికారులు రాజకీయ నాయకుల మెప్పుకోసం ప్రజలకు ఇబ్బంది పెట్టడం సిగ్గుచేటు
- విద్యార్థి బస్సులను ముఖ్యమంత్రి సిద్ధం సభకు ఉపయోగించడం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినట్టే

**డోన్, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**




నంద్యాల పట్టణంలో గురువారం నిర్వహించిన సిద్ధం మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా వైసీపీ నాయకులు సభలో ఎక్కువ జనాలు కనిపించాలని అతి ఉత్సాహంతో విద్యార్థి బస్సులను జనాలతో నింపి మీటింగ్లకు తీసుకుపోవడం చాలా దుర్మార్గమని రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు ఆగ్రహ వ్యక్తం చేశారు. స్థానిక కర్నూలు నగరంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రాతి నిత్యం వహిస్తున్న డోన్ నియోజక వర్గంలో విద్యార్థి బస్సులను నంద్యాల సిద్ధం సభకు తరలించడంతో గంటలపాటు మండుటి ఎండలో విద్యార్థులు విలవిలలాడిన సంఘటన చోటుచేసుకుంది. విద్యార్థుల పట్ల గాని ప్రజల పట్ల గాని ఏ మాత్రం బాధ్యత లేకుండా విద్యార్థి బస్సులను సైతం తమ ప్రచారాలకు, సిద్ధం మహాసభలకు తీసుకొని వెళ్లడం, రోజు బస్సులలో వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వ అధికారులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై ఉన్నటువంటి ప్రేమ విద్యార్థులపై, ప్రజలపై లేదని కేవలం రాజకీయ నాయకుల మెప్పుకోసం బాధ్యత రహితంగా వ్యవహరించడం చాలా సిగ్గుచేటని అన్నారు. అధికారులు విద్యార్థి బస్సులను రాజకీయ నాయకుల మహాసభలకు ఉపయోగించడం ప్రభుత్వ నిబంధనల ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించినట్టే అని అన్నారు. రాజకీయ నాయకులు ప్రభుత్వ బస్సులను వాడుకోవడం వల్ల సామాన్యమైన జనం మరియు విద్యార్థులు బస్సులు లేక కొన్ని గంటల పాటు ఎండలో విలవిలలాడారని, ఇప్పటికీ కొన్ని చోట్ల బస్టాండ్లలో నిలబడడానికి నిలువు నీడ కూడా లేదని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులకు ఇవేమీ కనిపించడం లేదా, కేవలం రాజకీయ నాయకుల మెప్పుకోసం ప్రజలను, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసినటువంటి ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా జిల్లా ఎన్నికల అధికారి వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక
శనివారం | మార్చి | 30 | 2024


# తిరుపాడు గ్రామంలో ఇంటింటి ప్రచారం





**గడివేముల, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో టిడిపి పాణ్యం ఇంచార్జి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు గడివేముల మండలం బీసీ సెల్ అధ్యక్షుడు సి.గిరిబాబు, బి.యుగంధరరెడ్డి, సి.శ్రీనివాసులు, సి. తిరిపాలు ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ లోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి పి.ఆంజనేయులు మరియు టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శీర్షిక: ఓటర్లు... జర సోచాయించండ్రీ


ఎన్నికలు నగారా మ్రోగింది
రాజకీయ క్రీడ మరలా మొదలైంది..!
పకృతిని పది కాలాపాటు కాపాడే
నిస్వార్థమైన నేతను ఎన్నుకొనే సమయం ఆసన్నమైంది..!

క్షణానికో ముఖం మార్చగల
స్వార్థ నేతలు సభలు సమావేశాల్లో
తెగ సందడి చేసే సమయం ఆసన్నమైంది..!

నేతలు ఇంటి ముంగిట సాగిలబడి
పొర్లు దండాలు పెడతూ
అన్నిటికీ మేము ఉన్నామంటూ
హామీల వర్షంలో తడిసి ముద్ద చేసే
సమయం ఆసన్నమైంది..!

ఐదు సంవత్సరాలకో సారి
తొంగి చూస్తు
వచ్చే స్వార్థ రాజకీయ నాయక మాటల మాంత్రికులు
వచ్చే సమయం ఆసన్నమైంది..!
పకృతిని పది కాలాపాటు కాపాడే
నిస్వార్థమైన నేతను
ఎన్నుకొనే సమయం ఆసన్నమైంది ఓటర్లారా ..!

మందుకి, డబ్బుకి
దాసోహం కాకుండా
భావి తరాల భవిష్యత్తు
గురించి ఆలోచిస్తూ...
మనం వేసే ఓటు ప్రపంచ
పుటాలపై
పునాదులు అవ్వాలి.



**శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి)**

# తాగునీటి సమస్యను పరిష్కరించండి మహాప్రభో

- శకునాల గ్రామంలో దాహం దాహం
- పరిశ్రమకు భూములు త్యాగం చేసిన గ్రామం గొంతెండగడతారా?
- గ్రామాభివృద్ధికి విడుదలైన సోలార్ నిధులు ఏమయ్యాయి?
- త్రాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ డిమాండ్



**ఓర్వకల్లు, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

వేసవిలో ఎండలు ముదిరి భూగర్భ జలాలు అడుగంటడంతో ఓర్వకల్లు మండల పరిధిలోని కొన్ని గ్రామాలు త్రాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయి. పలు కాలనీల్లో కుళాయిలకు మంచినీళ్లు ఎప్పుడొస్తాయో తెలియక గంటలతరబడి ఎదురుచూస్తూ నిత్యావసరాలకు, త్రాగేందుకు నీళ్లు కరువై ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న మండల పరిధిలోని శకునాల గ్రామాన్ని శుక్రవారం సిపిఎం పార్టీ శాఖ బృందం సందర్శించింది. ఆ పార్టీ శాఖ కార్యదర్శి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో బృందం సభ్యులు గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీల ప్రజలు సుమారు నెల రోజులకు పైగా తీవ్ర నీటి సమస్యతో అల్లాడిపోతున్నారన్నారు. తమ కాలనీలకు మంచినీళ్ల ట్యాంకరు ఎప్పుడు వస్తుందా అని పనులు మానుకొని ఎదురుచూస్తూ పడికాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పరిధిలో నిర్మించిన సోలార్ పరిశ్రమ కోసం గ్రామానికి చెందిన రైతులు, వ్యవసాయ కార్మికులు వేలాది ఎకరాల సాగు భూములను త్యాగం చేశారని, అలాంటిది ప్రజల కోసం గ్రామంలో బోర్లు వేయించి నీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు తీవ్ర జాప్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. సోలార్ పరిశ్రమ తరపున గ్రామాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని, మరి ఆ డబ్బులు ఏమయ్యాయో ప్రజలకు తెలుపాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో నీటి సమస్య తలెత్తిన గ్రామాలపై దృష్టి సారించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు చాంద్ బాషా, మల్లమ్మ, రమాదేవి, కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**నంద్యాల /రుద్రవరం, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రైస్తవ పాస్టర్ లు మాట్లాడుతూ క్షమాగుణం దయామయ జీవనం సౌభ్రతత్వం, ఏసుక్రీస్తు మానవాళికి చేసిన మార్గం మానవులు చేసిన పాపాల కోసం ఏసుక్రీస్తు శిలువపై ప్రాణాలు అర్పించారు. తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచారు. పొరుగు వారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలని బోధించారు. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం క్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డారు. ఈ నేపథ్యంలో క్రీస్తు ప్రభువును స్మరించుకుంటారు. దయామయుడుని తలుస్తూ ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో పలువురు క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ బ్యాంకు ఖాతాల స్తంభన

**నెల్లూరు, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికలు సమీపిస్తున్నవేళ నెల్లూరు మాజీమంత్రి టీడీపీ నేత నారాయణకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. తాజాగా నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ బ్యాంక్ ఖాతాలను పోలీసులు ఫ్రీజ్ చేశారు. ఈ మేరకు నెల్లూరు పోలీసులు ఆయా బ్యాంకులకు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్, ఖైరతాబాద్ శాఖల్లో ఉన్న నాలుగు ఖాతాలను స్తంభింపజేసినట్టు తెలుస్తోంది. మార్చి నాలుగున నెల్లూరు టీడీపీ నగర అభ్యర్థి నారాయణ అనుచరుల ఇళ్లలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో దాదాపు కోటి 81 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పునీత్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. నారాయణ విద్యాసంస్థలతో ఎన్‌స్పిరా చేసుకున్న ఒప్పందం ప్రకారం 20 కోట్ల మేరా వాహనాలను కొనుగోలు చేశారు. ఇన్వాయిస్ నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో తీసుకోవడంతోపాటు ఆ సంస్థ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించడంతో అవకతవకలకు పాల్పడినట్టు పోలీసులు వెల్లడించారు. దీనిపై నెల్లూరు జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. అదేరోజు తొమ్మిది ఖాతాలను స్తంభింపచేశారు. దీనిపై కోర్టుకు వెళ్లి స్టే ఆర్డరు తెచ్చుకున్నారు. అయితే నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించి మరో నాలుగు ఖాతాలను నిలుపుద చేయాలని బ్యాంకు అధికారులకు నెల్లూరు పోలీసులు లేఖ రాయడంతో వాటిని ఫ్రీజ్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసు అధికారి తెలిపారు. నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి అనుబంధంగా ఎన్‌స్పిరా సంస్థ ఉంది. తొమ్మిదేళ్ల నుంచి సేవలు అందిస్తోంది. ఆ సంస్థకు నారాయణ అల్లుడు పునీత్ డైరెక్టర్‌గా ఉన్నారు. అలాగే నారాయణ సంస్థకూ ఆయనే డైరెక్టర్. మరోవైపు మద్దతుదారులు మాత్రం ఏపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తోందని మండిపడుతున్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఎంపీ రఘురామ?

**విజయవాడ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

మరి కొన్ని రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఇప్పటికే దాదాపు కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు తమ అభ్యర్థుల లిస్ట్ ప్రకటించాయి. తాజాగా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కూడా అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ లను వెల్లడిచింది. అయితే కూటమి నేతల మరో సారి చర్చమైదలైంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుని ఎన్నికల బరిలో దింపేందుకు కూటమి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజును కూటమి తమ అభ్యర్థిగా పోటీలో దించనున్నట్లు టాక్. ప్రస్తుతం టీడీపీ-జనసేన-బీజేపీ అధిష్ఠానం దీనిపై చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రఘురామ కృష్ణరాజు విషయంలో కూటమి ఏదో ఒక నిర్ణయం తీసుకోనుంది. నేపథ్యంలో రఘురామ కృష్ణరాజు ఎన్నికల బరిలో ఉండడం ఖాయమని రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే కూటమి ఇప్పిటికే రాష్ట్రంలోని అన్ని ఎంపీ, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. దీంతో రఘురామ కృష్ణరాజు ఎంపీగా పోటీ చేస్తారా..? లేదా అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తారా..? అనే దానిపై సందగ్ధత నెలకొంది. ప్రస్తుతం రఘురామ కృష్ణరాజు సీటుపై చర్చలు జరుగుతున్నందున దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.అయితే శుక్రవారం రఘురామ కృష్ణరాజు తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో తాను తప్పకుండా పోటీ చేసి తీరుతానని.. దానిపై త్వరలోనే స్పష్టత వస్తుందన్నారు. అయితే రఘురామ కృష్ణరాజు గురువారం సీఎం జగన్ కేసులపై సుప్రీంకోర్టుకు వెళ్లారు. దీంతో జగన్ పై ఒంటరి పోరాటం చేస్తున్న రఘురామ కృష్ణరాజుకు కూటమి తరఫున నరసాపురం టికెట్ ఇవ్వాలని ఆయన అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## లైబ్రరీ సెక్రెటరీగా తాటిపాముల న్యాయవాది

**శ్రీరంగాపూర్/ వనపర్తి, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

రంగారెడ్డి కోర్టు పరిధిలోని న్యాయవాదులకు గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామానికి చెందిన న్యాయవాది రాజమోని రాములు లైబ్రరీ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో 2010లో న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ అయిన రాములు ఎన్నికల్లో విజయఢంకా మోగించారు. ఈ





సందర్భంగా న్యాయవాదులు అతని ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు. లైబ్రరీ సెక్రటరీగా ఎన్నిక కావడం పట్ల న్యాయవాదులు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు

## పెళ్లింట అంతులేని విషాదం

**శ్రీపొట్టి శ్రీరాములు, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

రోడ్డు ప్రమాదం పెళ్లింట అంతులేని విషాదాన్ని నింపింది. వివరాలు.. కందుకూరు పట్టణంలోని విప్ప గుంటలో నివాసముంటున్న రాయని అరుణ (50), రమణయ్య భార్యాభర్తలు. రమణయ్య సుమారు 20 ఏళ్ల క్రితం భార్యతో విభేదించి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆమె కోవూరు రోడ్డులో టిఫిన్ దుకాణాన్ని నిర్వహించుకుంటూ తన ఇద్దరి పిల్లలను పెంచి పెద్ద చేశారు. ఈ క్రమంలో కుమార్తె ప్రవంతికి తెలంగాణలోని ఖమ్మం జిల్లా పాల్వంచకు చెందిన అశేష్ అనే యువకుడితో వివాహం నిశ్చయమైంది. పాల్వంచలోని వరుడి ఇంట్లో బుధవారం రాత్రి ఘనంగా పెళ్లి జరిగింది. అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో అరుణతో పాటు కుమారుడు వేణుగోపాల్, మేనల్లుడు వినోద్, అతని భార్య తల్లపనేని దివ్య (30), వారి కుమారుడు మణి, మరో బంధువు గుళ్లాపల్లి శ్రావణి (22) కలిసి కారులో కందుకూరు బయల్దేరారు. వాహనాన్ని వేణుగోపాల్ నడిపారు. ఈ క్రమంలో గురువారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో సూరారెడ్డిపాళెం వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టింది. ప్రమాదంలో అరుణ, దివ్య, శ్రావణి అక్కడికక్కడే మృతి చెందగా.. వేణుగోపాల్, వినోద్, మణి తీవ్రంగా గాయపడ్డారు. ఒంగోలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వీరు చికిత్స పొందుతున్నారు. అప్పటి వరకు పెళ్లిలో ఆనందంగా గడిపిన వారు అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. తల్లి, బంధువులు రోడ్డు ప్రమాదంలో మరణించారనే వార్త తెలిసి కొత్త పెళ్లి కూతురు ప్రవంతి కన్నీరుమున్నీరయ్యారు. దివ్య భర్త వినోద్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆమె భర్త, తన ఐదేళ్ల కుమారుడు మణితో కలిసి అక్కడే నివాసం ఉంటున్నారు. మేనత్త కుమార్తె వివాహం కావడంతో వినోద్ కుటుంబంతో కలిసి రెండు రోజుల క్రితమే కందుకూరొచ్చారు. అయితే ఊహించని ప్రమాదంలో దివ్య మృతి చెందారు. పెళ్లి కోసమే హైదరాబాద్ నుంచి వచ్చిన శ్రావణి మృతి చెందడం తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మికి మింగుడు పడని ఘటనగా మారింది. శ్రావణి కుటుంబం చాలా కాలంగా హైదరాబాద్‌లో ఉంటోంది. డిగ్రీ పూర్తి చేసిన ఆమె ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నారు. ప్రవంతి పెళ్లి కోసమని శ్రావణి కందుకూరు వచ్చారు. ఇక ప్రవంతి సొంత అన్న వేణుగోపాల్ కొద్దిరోజులుగా పెళ్లి పనులతో తీరిక లేకుండా గడుపుతున్నారు. విశ్రాంతి తీసుకోకుండా అర్ధరాత్రి కారు డ్రైవింగ్ చేస్తూ రావడం.. నిద్రమత్తు కారణంగా ప్రమాదం జరిగి ఉంటుందని బంధువులు చెబుతున్నారు. అటు తల్లిని కోల్పోయి, ఇటు అన్న హాస్పిటల్ పాలవడంతో ప్రవంతి రోదన వర్ణానాతీతంగా ఉంది. మృతదేహాలను గుర్రవారంపాళెం సమీపంలోని శ్మశానంలో ఖననం చేశారు. అక్కడికి పెద్ద ఎత్తున బంధువులు చేరుకున్నారు.

## అనపర్తి టీడీపీలో అసంతృప్తి జ్వాలలు

**అనపర్తి, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

అనపర్తి టికెట్ వ్యవహారం టీడీపీలో అసంతృప్తి జ్వాలలకు కారణమైంది. అనపర్తి అసెంబ్లీ స్థానం పొత్తులో భాగంగా బీజేపీకి వెళ్లింది. దాంతో అనపర్తి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆయన మద్దతుదారులు ఆందోళనలకు దిగారు. అయితే తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం మహేంద్రవాడ నుండి రామకృష్ణారెడ్డి ప్రజాభిప్రాయ సేకరణ పర్యటన కు అనూహ్య స్పందన లభించింది. రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మమేకమై టిడిపి నన్ను మోసం చేసిందని నేను ఏమి చేయాలని నేరుగా ప్రజల నుండి అభిప్రాయం సేకరించింది. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ తనకు జరిగిన అన్యాయనే వివరిస్తూ రామకృష్ణారెడ్డి న్యాయం కోసం నల్లమిల్లి ఎంతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టీవీ9తో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు మాట్లాడారు. మహేంద్రవాడలో మొదటి రోజు పర్యటనకు అనూహ్యమైన స్పందన వస్తుందని, కార్యకర్తలు కన్నీళ్లు పర్యంతమవుతున్నారని రామకృష్ణారెడ్డి తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

- టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు
- దేశంలో తొలి కేసుగా గుర్తింపు
- ఇద్దరు అధికారులకు ఐదురోజుల కస్టడీ

**హైదరాబాద్, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సంచలనంగా మారింది. ఈ ఫోను ట్యాపింగ్ కేసుపై శుక్రవారం అధికారికంగా బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు చేశారు. దేశంలోనే తొలిసారిగా టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు.. శుక్రవారం దేశ వ్యాప్తంగా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద నమోదైన తొలి కేసుగా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు గుర్తింపు పొందింది. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. కేసులో ఏ3గా ఉన్న సిటీ టాస్క్ పోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏప్రిల్ 11వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతన్ని పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న కొద్దీ రోజురోజుకీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఎవరెవలు భాగస్వాములు అయ్యారనే విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో ఒక్కో విషయం వెల్లడిస్తున్నారు. ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాలు నేతలు, పారిశ్రామిక వేత్తలను టార్గెట్ చేసుకుని ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ప్రణీత్ రావు తెలిపారు. ఈ కేసులో తనతో పాటుగా నాటి ఇంటెలిజన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించినట్లు వెల్లడించారు. దీంతో పోలీసులు ప్రభాకర్ రావును ఏ1గా గుర్తించి కేసు నమోదు చేశారు. ప్రణీత్(ఏ2), సిటీ టాస్క్ పోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును(ఏ3), భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ భుజంగరావును ఏ4గా, తిరుపతన్నను ఏ5గా గుర్తించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఏ3గా ఉన్న రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును అరెస్ట్ చేసిన పోలీసులు, మిగతావారిపై దృష్టి పెట్టారు. మరో ముగ్గురు అధికారులు విదేశాలకు వెళ్లినట్లు భావించిన అధికారులు.. వారిపై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. గురువారం ఉదయం మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఇంటికి పోలీసులు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ప్రణీత్‌రావుకు రాధాకిషన్‌రావు ఇచ్చిన ఆదేశాలపై పోలీసులు విచారించారు. ముఖ్యంగా ఫోన్‌ట్యాపింగ్ సమాచారంతో ఎక్కడెక్కడ ఆపరేషన్ చేపట్టారు? హవాలా లావాదేవీల క్రమంలో ఏం జరిగింది? వ్యాపారులను బెదిరించి అక్రమంగా డబ్బు సంపాదించారన్న ఆరోపణలపై గుచ్చిగుచ్చి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అటు రాధాకిషన్‌రావు, గట్టుమల్లును పోలీసులు విచారిస్తున్న క్రమంలో బేగంబజార్‌లో కొందరు వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. అప్పట్లో టాస్క్‌ఫోర్స్ తరచూ బేగంబజార్‌లో సోదాలు నిర్వహించేది. ఆ ప్రాంతంలో గంజాయి, హవాలా దందాల్లో ప్రమేయమున్న వ్యాపార సంస్థలపై దాడులు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులతో టాస్క్‌ఫోర్స్ అధికారులతో రిలేషన్ ఏర్పడిందనే ప్రచారమూ లేకపోలేదు. రాధాకిషన్‌రావు, గట్టుమల్లులను విచారిస్తున్న విషయం బయటకు రాగానే ఈ వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లినట్టు సమాచారం. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్‌లో సుధీర్ఘంగా పనిచేసిన రాధాకిషన్‌రావుతోపాటు ఆయన టీమ్‌పై పలు ఆరోపణ లు ఉన్నాయి. ఆయన మల్కాజ్‌గిరి ఏసీపీగా ఉన్న సమయంలో ఓ కాంగ్రెస్ నేత ఆత్మహత్యకు కారణమయ్యారనే అభియోగాలు ఎదుర్కొన్నారు. విచారణ తర్వాత ఆ కేసు నుంచి బయటపడ్డారు. ఉద్యోగ విరమణ తర్వాత రెండు విడతలుగా ఆయనే ఓఎస్డీగా కొనసాగడం వెనుక అప్పటి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయనే వార్తలు లేకపోలేదు. అయితే శాసనసభ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో రాధాకిషన్‌రావుపై అప్పటి కమిషనర్ సందీప్ శాండిల్య ఎన్నికల కమిషనర్‌కు ప్రత్యేక నివేదిక పంపడంతో ఆయనను టాస్క్‌ఫోర్స్ బాధ్యతల నుంచి తప్పించారు. ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఇదిలావుండగా మరో ముగ్గురు టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి ఫోన్లను అధికారులు స్వాధీనం చేశారు. క్షేత్రస్థాయి ఆపరేషన్లలో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారిని కూడా విచారిస్తున్నట్లు సమాచారం. ఇక ప్రణీత్‌రావుకు డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తితోపాటు ఓ కానిస్టేబుల్ సైతం పోలీసుల అదుపులో వున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా డిసెంబర్ నాలుగున ఎస్ఐబీలో హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేయడంతోపాటు వాటిని మూసీ నదిలో పారేయడం వెనుక వీరి ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను ఐదురోజుల పోలీసుల కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏప్రిల్ రెండు వరకు కస్టడీ విధించింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

- టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు
- దేశంలో తొలి కేసుగా గుర్తింపు
- ఇద్దరు అధికారులకు ఐదురోజుల కస్టడీ

**హైదరాబాద్, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారం సంచలనంగా మారింది. ఈ ఫోను ట్యాపింగ్ కేసుపై శుక్రవారం అధికారికంగా బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసును నమోదు చేశారు. దేశంలోనే తొలిసారిగా టెలిగ్రాఫ్ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు.. శుక్రవారం దేశ వ్యాప్తంగా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద నమోదైన తొలి కేసుగా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు గుర్తింపు పొందింది. టెలిగ్రాఫ్ యాక్ట్ కింద బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. కేసులో ఏ3గా ఉన్న సిటీ టాస్క్ పోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏప్రిల్ 11వ తేదీ వరకు రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతన్ని పోలీసులు చంచల్ గూడ జైలుకు తరలించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న కొద్దీ రోజురోజుకీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఎవరెవలు భాగస్వాములు అయ్యారనే విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రస్తుతం పోలీసుల కస్టడీలో ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు విచారణలో ఒక్కో విషయం వెల్లడిస్తున్నారు. ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాలు నేతలు, పారిశ్రామిక వేత్తలను టార్గెట్ చేసుకుని ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లు ప్రణీత్ రావు తెలిపారు. ఈ కేసులో తనతో పాటుగా నాటి ఇంటెలిజన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించినట్లు వెల్లడించారు. దీంతో పోలీసులు ప్రభాకర్ రావును ఏ1గా గుర్తించి కేసు నమోదు చేశారు. ప్రణీత్(ఏ2), సిటీ టాస్క్ పోర్స్ మాజీ డీఎస్పీ రాధాకిషన్ రావును(ఏ3), భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ భుజంగరావును ఏ4గా, తిరుపతన్నను ఏ5గా గుర్తించి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఏ3గా ఉన్న రాధాకిషన్ రావును శుక్రవారం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరచగా.. కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును అరెస్ట్ చేసిన పోలీసులు, మిగతావారిపై దృష్టి పెట్టారు. మరో ముగ్గురు అధికారులు విదేశాలకు వెళ్లినట్టు భావించిన అధికారులు.. వారిపై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. గురువారం ఉదయం మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ఇంటికి పోలీసులు వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ప్రణీత్‌రావుకు రాధాకిషన్‌రావు ఇచ్చిన ఆదేశాలపై పోలీసులు విచారించారు. ముఖ్యంగా ఫోన్‌ట్యాపింగ్ సమాచారంతో ఎక్కడెక్కడ ఆపరేషన్ చేపట్టారు? హవాలా లావాదేవీల క్రమంలో ఏం జరిగింది? వ్యాపారులను బెదిరించి అక్రమంగా డబ్బు సంపాదించారన్న ఆరోపణలపై గుచ్చిగుచ్చి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అటు రాధాకిషన్‌రావు, గట్టుమల్లును పోలీసులు విచారిస్తున్న క్రమంలో బేగంబజార్‌లో కొందరు వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది. అప్పట్లో టాస్క్‌ఫోర్స్ తరచూ బేగంబజార్‌లో సోదాలు నిర్వహించేది. ఆ ప్రాంతంలో గంజాయి, హవాలా దందాల్లో ప్రమేయమున్న వ్యాపార సంస్థలపై దాడులు చేశారు. ఈ క్రమంలో కొందరు వ్యాపారులతో టాస్క్‌ఫోర్స్ అధికారులతో రిలేషన్ ఏర్పడిందనే ప్రచారమూ లేకపోలేదు. రాధాకిషన్‌రావు, గట్టుమల్లులను విచారిస్తున్న విషయం బయటకు రాగానే ఈ వ్యాపారులు అజ్ఞాతంలోకి వెళ్లినట్టు సమాచారం. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్‌లో సుధీర్ఘంగా పనిచేసిన రాధాకిషన్‌రావుతోపాటు ఆయన టీమ్‌పై పలు ఆరోపణ లు ఉన్నాయి. ఆయన మల్కాజ్‌గిరి ఏసీపీగా ఉన్న సమయంలో ఓ కాంగ్రెస్ నేత ఆత్మహత్యకు కారణమయ్యారనే అభియోగాలు ఎదుర్కొన్నారు. విచారణ తర్వాత ఆ కేసు నుంచి బయటపడ్డారు. ఉద్యోగ విరమణ తర్వాత రెండు విడతలుగా ఆయనే ఓఎస్డీగా కొనసాగడం వెనుక అప్పటి ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు ఉన్నాయనే వార్తలు లేకపోలేదు. అయితే శాసనసభ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో రాధాకిషన్‌రావుపై అప్పటి కమిషనర్ సందీప్ శాండిల్య ఎన్నికల కమిషనర్‌కు ప్రత్యేక నివేదిక పంపడంతో ఆయనను టాస్క్‌ఫోర్స్ బాధ్యతల నుంచి తప్పించారు. ప్రభుత్వం మారడంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఇదిలావుండగా మరో ముగ్గురు టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి ఫోన్లను అధికారులు స్వాధీనం చేశారు. క్షేత్రస్థాయి ఆపరేషన్లలో వీరి ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో వారిని కూడా విచారిస్తున్నట్లు సమాచారం. ఇక ప్రణీత్‌రావుకు డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తితోపాటు ఓ కానిస్టేబుల్ సైతం పోలీసుల అదుపులో వున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా డిసెంబర్ నాలుగున ఎస్ఐబీలో హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేయడంతోపాటు వాటిని మూసీ నదిలో పారేయడం వెనుక వీరి ప్రమేయం ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను ఐదురోజుల పోలీసుల కస్టడీకి ఇస్తూ నాంపల్లి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏప్రిల్ రెండు వరకు కస్టడీ విధించింది.

## అమెరికా, జర్మనీ బాటలో నడిచిన యూఎన్..

**న్యూఢిల్లీ, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ సార్వత్రిక ఎన్నికల ముందు అరెస్ట్ కావడం ప్రపంచవ్యాప్తంగా ఆశ్చర్యం కలిగించింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై ఇటీవలే అగ్రరాజ్యం అమెరికా, జర్మనీలు స్పందించగా.. ఈ దేశాలకు భారత్ గట్టిగానే బదులుచెప్పింది. అయితే ఈ వ్యవహారంపై వాటికి భారత్ బదులిచ్చిన ఒక్కరోజు తర్వాత.. ఏకంగా ఐక్యరాజ్య సమితి సైతం స్పందించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. భారత్ సహా ఎన్నికలు జరగనున్న అన్ని దేశాల్లోనూ ప్రజల రాజకీయ, పౌర హక్కులకు రక్షణ ఉంటుందని తాము ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోని గుటెరస్ అధికార ప్రతినిధి స్టీఫెన్ డుజారిక్ తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో ఏ దేశంలోనైనా స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం ప్రజలకు ఉంటుందని తాము ఆశిస్తున్నట్లు వెల్లడించారు. భారతదేశంలో సార్వత్రిక ఎన్నికలకు ముందు సీఎం కేజ్రీవాల్ అరెస్ట్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంతో దేశంలో నెలకొన్న పరిస్థితులపై దూజారిక్ ను ఓ విలేఖరి అడగగా ఆయన పై విధంగా స్పందించారు. దీంతో ఈ విషయం మరోసారి ప్రపంచ దేశాలకు చర్చనీయాంశంగా మారింది. కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఇప్పటికే జర్మనీ, అమెరికా వంటి అగ్రదేశాలు స్పందించాయి. అయితే అమెరికా కేజ్రీవాల్ అరెస్ట్ తో పాటుగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాల స్తంభనపై కూడా వ్యాఖ్యలు చేసింది. దీంతో ఇది భారత్ అంతర్గత వ్యవహారం అని.. వీటిలో ఇతర దేశాల జోక్యం అవసరం లేదని భారత ప్రభుత్వం ఆ దేశాలకు వెల్లడించింది. భారత అంతర్గత విషయాలను, ఆయా దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాలని గట్టిగానే సమాధానం చెప్పింది. ఈ విషయంలో అమెరికా రెండోసారి వ్యాఖ్యలు చేయడంతో ఆ దేశ దౌత్యవేత్తకు కూడా సమన్లు జారీ చేసింది. అయితే ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి కూడా స్పందించడంతో భారత్ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

## మాడు పగిలే ఎండలు..

- భగభగమండుతున్న ఎండలు
- ఏప్రిల్ నుంచి పెరగనున్న వడగాల్పులు

**హైదరాబాద్, మార్చి 29 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. శుక్రవారం ఆదిలాబాద్‌లో 43.3, నల్గొండ జిల్లా నాంపల్లిలో 43, గద్వాల్ 42.8, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దనొరాలో 42.7, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లిలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్టు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ తెలిపింది. ఏప్రిల్ ఒకటి, రెండు తేదీల్లో రాష్ట్రంలో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఒకటిన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశముందని వెల్లడించింది. 2న ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్టు తెలిపింది.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । మార్చి । 30 । 2024

జనరల్ న్యూస్



## కార్తీక మాసంలో శ్రీశైలం సామూహిక గర్బాలయ అభిషేకాల నిలుపుదల..



ఇల కైలాసం శ్రీశైలంలో ఈనెల 14 నుండి డిసెంబరు 12 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి అయితే కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉంటుందని ముందస్తు ఆలోచనతో దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు.శ్రీశైలం మల్లన్న దర్శనార్థం క్షేత్రానికి వచ్చే భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు వీలుగా కార్తీక మాస మంతా గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, వృద్ధ మల్లికార్జునస్వామి ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. అదే విధంగా కార్తీకమాసంలో రద్దీ రోజుల్లో శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం కూడా పూర్తిగా నిలుపుదల చేశామని కార్తీక మాస మంతా సామూహిక, గర్భాలయా అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేసామని చెప్పారు. అలానే కార్తీక శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజులలో స్పర్శ దర్శనాలు కూడా రద్దు చేసామన్నారు. శని, ఆది, సోమవారం అలానే రద్దీ రోజులలో భక్తులందరికి శ్రీ స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామన్నారు. అలానే కార్తీకమాసం సాధారణ రోజులలో స్పర్శ దర్శనానికి 4 విడతలుగా పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించేందుకు నిర్ణయించామని టికెట్స్ ఆన్లైన్ లో అందుబాటులో ఉంచామని దేవస్థానం ఈవో పెద్దిరాజు నిర్ణయించారు. శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీకమాసంలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కార్తీక దీపారాధన భక్తులకు ఆలయ ఉత్తర మాడ వీధిలో భక్తులు దీపాలు వెలిగించుకోవాలని తెలిపారు.


## సాక్స్ లేకుండా బూట్లు వేసుకోకూడదా..?



ఈ రోజుల్లో చిన్న పిల్లల దగ్గరి నుండి పెద్దవారి వరకు అందరూ బూట్లు ధరిస్తున్నారు. అందరూ మామూలుగా సాక్స్ వేసుకొని తరువాత షూస్ వేసుకుంటారు.అయితే ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అని ఎవరో ఒకరు ఏదో ఒకటి మొదలు పెడితే అది మంచిదా కాదా అని కాకుండా అందరూ దానినే ఫాలో అవుతున్నారు. ఇప్పుడు ఫ్యాషన్ గా ఎక్కువమంది సాక్స్ లేకుండా బూట్లు వేసుకుంటున్నారు కానీ ఇది మంచి పద్దతి కాదు. దీని వలన మనకు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.మన పాదాలు సుమారు రోజుకు 300 %ఎత్రీ% చెమటను విడుదల చేస్తాయి. అయితే మనం సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వలన పాదం దగ్గర ఉన్న చెమట షూ లోనే ఉండిపోతుంది. దీని వలన మన పాదాలు తేమ పెరుగుతుంది. దీని వలన బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏర్పడతాయి. అదే సున్నితమైన చర్మం ఉన్నవారికైతే అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తే రక్తప్రసరణను సంబంధించిన సమస్యలు కూడా వస్తాయి. అలాగే కాళ్ళ మీద దద్దుర్లు, దురదలు వచ్చే అవకాశం ఉంది.నడిచేటప్పుడు ఏదైనా దెబ్బ తగిలినా సాక్స్ లేకపోతే డైరెక్ట్ గా షూస్ నుంచి కాలికి ఎక్కువగా తగులుతుంది. నడిచేటప్పుడు సాక్స్ లలో ఇసుక, దుమ్ము, చిన్న చిన్న రాళ్లు పడటం సహజం. సాక్స్ లేకపోతే వీటి వలన కాళ్లకు ఇబ్బంది కలుగుతుంది . బూట్లు వేసుకునేటప్పుడు తప్పనిసరిగా సాక్స్ వేసుకోవాలి లేకపోతే పైన చెప్పిన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. పిల్లలకు బూట్లు వేసేటప్పుడు కూడా తప్పనిసరిగా సాక్స్ వేయాలి. పిల్లలు టైట్ గా ఉన్నాయి అని వద్దు అని అన్నా, వాటిని లూజ్ చేసి వాళ్ళ ఆరోగ్య దృష్ట్యా తప్పనిసరిగా సాక్స్ వేయాలి.


## అయోధ్య రామాలయ ప్రతిష్ట వేళ మరో అపూర్వ ఘట్టం..

రాఘవుడు కొలువు దీరనున్న అయోధ్య రామాలయ ప్రతిష్ట సందర్భంగా మరో అపూర్వ ఘట్టం జరగబోతోంది. రాముని అక్షింతలు.. ప్రత్యేక పూజా కార్యక్రమాల తర్వాత దేశంలోని ప్రతి లోగిలికీ చేరబోతున్నాయి. విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాముడికి సమర్పించిన అక్షింతల్ని దేశవ్యాప్తంగా 5 లక్షల గ్రామాలకు పంపిణీ చెయ్యబోతోంది ట్రస్ట్. వీహెచ్పీ నేతృత్వంలో జరగబోతోంది ఈ కార్యక్రమం. హైందవ సమాజం కంటున్న సనాతన కల త్వరలోనే సాకారం కానుంది. అయోధ్యలో రామాలయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదిపురుష్ రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వేళయింది.. భవ్య ముహూర్తం 22 జనవరి 2024గా నిర్ణయించారు.24 మెట్లు ఎక్కితే రామ మందిర ప్రాంగణం, అద్భుతమైన సింహద్వారం, మూడు అంతస్తుల్లో రాఘవుడు కొలువుండే గర్భగుడి.. ఎదురుగా వీర భక్త హనుమాన్ సన్నిధి . సూర్యోదయం వేళ భానుడి తొలి కిరణాలు రామచంద్రుడికి పాదాలు తాకేలా ఏర్పాటు ఇలా అయోధ్యపురి కోసం సర్వం సిద్ధమైంది. ఇక జగదాభిరాముడి కొలువుదీరడమే తరువాయి. జనవరి 22న రామయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకలో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా పాతిక వేల మంది హిందూ సంఘాల నేతలకు, మరో పాతిక వేల మంది సన్యాసులకు, ఇంకో పదివేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానాలు వెళు _న్నాయి.




## మీ ఇంట్లో తులసి మొక్క ఉందా.. ఈ విషయాలు తెలుసుకోకపోతే అరిష్టమే.!

హింధూ సాంప్రాదాయం ప్రకారం ప్రతీ భారత స్త్రీలు ఇంట్లో తులసి మొక్కకు పూజలు చేస్తుంటారు. తులసి మొక్కను దేవతా స్వరూపంగా భావించి క్రమం తప్పకుండా దీపం వెలిగిస్తారు. అయితే.. తులసి మొక్క శ్రీ విష్ణువు, లక్ష్మీదేవి స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఈ మొక్కకు పూజలు చేయడం వల్ల లక్ష్మీదేవి, విష్ణువు అనుగ్రహం పొందుతారని పూర్వీకుల నమ్మకం. తులసి మొక్కకు పూజలు చేసేటప్పుడు పుణ్యమే కాకుండా.. ఈ మొక్క విషయంలో తెలియక చేసిన కొన్ని తప్పుల కారణంగా అరిష్టం కూడా వస్తుందట. అందుకే తులసి మొక్క గురించి పూర్తిగా తెలుసుకోవాలి. కొన్ని కొన్ని సార్లు తులసి మొక్క ఎండిపోతుంది. కొంతమంది ఏం చేస్తారంటే.. ఎండిన మొక్కను తీసేసి వెంటనే కొత్త మొక్కను నాటుతారు. అయితే.. అలా చేయకూడదట. ఎండిన మొక్కను తీయడానికి కూడా ఓ మంచి సమయం చూసుకొని తీయాలని పూర్వీకులు చెబుతున్నారు. అయితే.. తులసి మొక్కను గురువారం నాటడం మంచిదని చెబుతున్నారు పండితులు. గురువారం శ్రీహరికి ప్రీతి పాత్రమైన రోజుట. అందుకే గురువారం ఇంట్లో తులసి మొక్కని నాటితే విష్ణువు అనుగ్రహం లభిస్తుందట. ఇక మీ ఇంట్లో ఈశాన్యం, ఉత్తరం, తూర్పు దిశలలో తులసిని నాటవచ్చు. ఇక తులసి మొక్కని సోమ, బుధ, ఆది వారాల్లో అలాగే ఏకాదశి, సూర్య, చంద్ర గ్రహణాల రోజున అసలు నాటకూడదట. అంతే కాకుండా ఆ రోజుల్లో కనీసం తులసి మొక్కని ముట్టుకోకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆదివారం, బుధవారం తులసి మొక్కకి నీరు పోయకూడదు. అలాగే సూర్యాస్తమయం తర్వాత తులసి ఆకులను కోయకూడదు. అదే విధంగా ఎండిపోయిన తులసి మొక్కని ఇంట్లో ఉంచకూడదు. అది మీ జీవితంలో లేని సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి ఎండిపోయిన తులసి మొక్కని తీసేసి ప్రవహించే నీటిలో వేయాలని చెబుతున్నారు పూర్వీకులు. వీటితో పాటుగా.. తులసి మొక్క ఇంట్లో ఉండటం కారణంగా.. పూజలకు మాత్రమే కాకుండా సైంటిఫిక్‌గా కూడా ఇది ఎంతో మంచిదని రుజువైంది. దీని నుంచి వచ్చే గాలి, తులసి ఆకుల రసం మెడిషన్‌గా కూడా ఉపయోగపడుతోంది. కాబట్టి పూజల కోసం కాకపోయినా ఇంట్లో తులసి మొక్కను పెంచడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.



## మీతో తాత్కాలిక బంధం మాత్రమే ఉన్నారని చెప్పే సంకేతాలివే..!



రిలేషన్ షిప్ లో అవతల వ్యక్తి తమతో చేస్తున్న పనుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల వారు మనతో చేస్తున్న రిలేషన్ ఎంత సీరియస్ అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా మీతో తాత్కాలిక బంధంతో వారు రిలేషన్ షిప్ లో ఉన్నారని చెప్పే 7 సంకేతాలు ఇవే. మొదటిది ఫ్యూచర్ గురించి సంభాషణ చేయరు. ఆరోగ్యకరమైన వాతావరణం ఉండదు. భాగస్వామితో పంచుకునే ఫ్యూచర్ గురించి సంభాషించడం అనేది ప్రాధాన్యత కలిగి ఉంటుంది. కానీ అలాంటి సంభాషణలు లేకపోతే ఆ బంధం ఎప్పటికీ నిలబడదు. ఇంకా కమిట్మెంట్ లో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. వారు మీకు చెప్పిన మాటలు. చేస్తున్న పనులు ఇవన్నీ కూడా అంత కమిటెడ్ గా అనిపించవు. మిమ్మల్ని నెమ్మదిగా వారి జీవితంలోకి చేర్చుకునే ప్రయత్నం చేయకపోతే. వారు మిమ్మల్ని వారి కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు పరిచయం చేయడానికి సమయాన్ని వెచ్చించకపోతే ఏదో జరుగుతుందని గుర్తించాలి. ఆ ప్రయత్నం చేయకపోతే మాత్రం మీతో అతను సీరియస్ రిలేషన్ షిప్ లో లేరని అర్థం చేసుకోవాలి. మీతో జీవితం పంచుకునే భాగస్వామి తమకు ఇష్టమైన సినిమాలు మిగతా విషయాల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. కానీ వారు మీ ఫోటోలను మీ విషయాలను పోస్ట్ చేయడానికి సాహసించరు.మీతో వారు ప్రవర్తిస్తున్న తీరు మీతో వారు అంత సీరియస్ రిలేషన్ షిప్ ఉండట్లేదని అర్థమవుతుంది. అంతేకాదు వారు ఏం చేసినా సరే మీరు అంత సౌకర్యవంతంగా ఉండలేరు. ఏదో విషయంలో మిమ్మల్ని వారు ఇబ్బంది పెడుతుంటారు. మీ మధ్య సరైన సంభాషణలు ఉండవు. ఏదైన బంధం బలపడటానికి రిలేషన్ షిప్ స్ట్రాంగ్ అవడానికి సంభాషణలు చాలా అవసరం. అలాంటిది సభాషణలు లేకపోవడం అనేది దూరం అయ్యేందుకు మొదటి స్టెప్ అని చెప్పొచ్చు. కేవలం వాళ్లకు కన్వినెంట్ గా ఉండే పనులు ఆ టైం లోనే మీతో వారు క్లోజ్ గా ఉంటారు.

## నరక చతుర్ధశిని ఎప్పుడు జరుపుకుంటారు..



దీపావళి ముందు రోజు నరక చతుర్దశి పండుగను జరుపుకుంటారు. కొంతమంది ముఖ్యంగా ఉత్తరాదివారు ఛోటీ దీపావళి కూడా ఈ రోజునే జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ చతుర్దశి రోజు వస్తుంది.నరక చతుర్దశిని కాళీ చౌదాస్ , నరక్ చౌదాస్ , రూప్ చౌదాస్ , చోటి దీపావళి అని కూడా పిలుస్తారు. పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం నరక చతుర్దశి నవంబర్ది 11వ తేదీ శనివారం జరుపుకోనున్నారు. హిందూ మతంలో నరక చతుర్దశికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. నరక చతుర్దశి రోజున లక్ష్మీదేవి ఇంటికి వస్తుందని.. దీంతో ఇంట్లో దారిద్ర్యం తొలగిపోతుందని నమ్ముతారు. నెగెటివ్ ఎనర్జీ ప్రభావం తగ్గి ఇళ్లల్లో సానుకూలత వ్యాపిస్తుంది. నిజానికి నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక ఒక పురాణ కథ ఉంది. నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక అనేక పురాణ కథలు ఉన్నాయి. హిందూ విశ్వాసం ప్రకారం, ఈ రోజున విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామతో కలిసి నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. అనంతరం శ్రీకృష్ణుడు నరకాసురుని చెరసాలలో బంధించబడిన 16 వేల మంది స్త్రీలను, మునులను విడిపించాడు. తాము రాక్షసుడి పాలనలోని కష్టాలనుంచి విముక్తి పొందిన ఆనందంలో ప్రజలు నరక చతుర్థి జరుపుకునే సంప్రదాయం మొదలైంది. ప్రతి సంవత్సరం దీపావళి ముందు రోజుని నరక చతుర్దశిగా జరుపుకుంటారు. ఛోటీ దీపావళి లేదా నరక చతుర్దశి రోజున ఇళ్లలో దీపాలు వెలిగించే సంప్రదాయం ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున యమ ధర్మ రాజు పేరుతో దీపం వెలిగిస్తారు. ఈ రోజున యముడిని పూజించడం వల్ల అకాల మృత్యుభయం తొలగిపోయి సర్వ పాపాల నుంచి విముక్తి లభిస్తుందని చెబుతారు. జీవితంలోని కష్టాల నుండి విముక్తి పొందడానికి యముడి పేరుతో సాయంత్రం యమ దీపం వెలిగిస్తారు. అంతేకాకుండా ఇంటి తలుపులకు ఇరువైపులా దీపాలు వెలిగిస్తారు. ఈ రోజున యమ ధర్మ రాజు అనుగ్రహం కోసం ఇంట్లో దీపం వెలిగించి పూజించడం శుభప్రదంగా భావిస్తారు.

## ఈ రాశుల వారు అదృష్టవంతులా?

ప్రతి కుటుంబంలో అన్నదమ్ముల, అక్కచెల్లెల బంధం, అనుబంధం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతి ఒక్కరి జీవితంలో తోబుట్టువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. కొంత మంది జీవితంలో తోబుట్టువులతో బంధం బలంగా ఉంటుంది. మరికొందరు జీవితంలో తోబుట్టువుల మధ్య బంధం నీటిమీద తామరబొట్టులా ఉంటుంది. అయితే ఈ రాశులకు చెందిన వ్యక్తులు తమ తోబుట్టువులను చాలా ప్రేమిస్తారు. జీవితంలో ఒక స్పెషల్ పేజీ ఇచ్చి ప్రత్యేకంగా చూసుకుంటారు. ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం..

మకర రాశి: ఈ రాశి వారు కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అంతే కాదు వీరు తమ తోడబుట్టిన వారిని ఎంతో ప్రేమగా చూస్తారు. అంతేకాదు వీరు తమ తోబుట్టువులు సురక్షితంగా, సంతోషంగా , క్షేమంగా ఉండేలా చూసుకుంటారు. అలా ఉన్నారని ఉన్నారని నిర్ధారించుకోవడానికి చాలా కష్టపడతారు. వృషభ రాశి: ఈ రాశి వారి విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందింది. వీరు తమ తోబుట్టువుల సంబంధాలను సీరియస్‌గా తీసుకుంటారు. మద్దతు, ఆచరణాత్మక సలహాలను తమ తోబుట్టువులను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.మిథున రాశి: ఈ రాశి వారు అద్భుతమైన కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రసిద్ధి చెందారు. వీరు తమ తోబుట్టువులతో బలమైన బంధాన్ని కలిగి ఉంటారు. తమ సోదర సోదరీమణులతో మాట్లాడడానికి, వారితో ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.

తుల రాశి : ఈ రాశివారి సంబంధాల్లో సామరస్యాన్ని, సమతుల్యతను విలువైనదిగా భావిస్తారు. ఇది తమ తోబుట్టువుల బంధాలకు విస్తరించి వారిని కూడా చాలా విలువైన వారీగా భావిస్తారు. తమ మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి, కుటుంబంలో శాంతియుత, సహజ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తారు. కన్య రాశి: ఈ రాశి వారు చాలా శ్రద్ధాపరులు. వివరాలకు ప్రాధాన్యతనిస్తారు. తమ తోబుట్టువుల అవసరాలు, శ్రేయస్సుపై చాలా శ్రద్ధ చూపుతారు. కుటుంబంలో బాధ్యతాయుతంగా .. వ్యవస్థీకృతంగా కనిపిస్తారు.సింహ రాశి : ఈ వారు తమ తోబుట్టువుల పట్ల విధేయతను, రక్షణను కలిగి ఉంటారు. తన కుటుంబం గురించి గర్వపడుతూ ఉంటారు. అవసరం అయితే తన సోదరులు, సోదరీమణులను రక్షించడానికి తమ మద్దతు ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు. ఈ రాశి వారి తోబుట్టువుల పట్ల శ్రద్ధ వహించే సహజ ధోరణిని కలిగి ఉన్నప్పటికీ.. వ్యక్తి గత వ్యక్తిత్వం మారుతుందని గుర్తుంచుకోవాలి. తోబుట్టువుల సంబంధాలు ప్రత్యేకమైనవి .. అయితే కొన్ని సార్లు అనేక అంశాలచే ప్రభావితమవుతాయి.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation





# నటులు ఎక్కడైనా నటులే కదా

**ఇందులో నార్త, సౌత్ భేదాలెందుకన్న ప్రియమణి**


సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ అనే చర్చ సినీ పరిశ్రమలో ఎప్పుడూ ఉంటుంది. ఇప్పటికే పలువురు తారలు ఈవిషయంపై స్పందించారు. తాజాగా నటి ప్రియమణి ఈ అంశంపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కొందరు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం దక్షిణాది నటీనటులు అన్ని భాషల్లోనూ సత్తా చాటుతున్నారు. సౌత్ ఇండియాకు సంబంధించిన పాత్ర కాబట్టి మీకు అవకాశమిస్తు న్నామని కొందరు బాలీవుడ్ దర్శకులు అంటుంటారు. త్వరలోనే ఈ ధోరణిలోనూ మార్పు రావాలని కోరుకుంటున్నా. మేము ఇక్కడి వాళ్లమే అయినా.. హిందీ భాషను అనర్గళంగా మాట్లాడగలం. అంతేకాదు అందంగా కూడా ఉంటాం. కాకపోతే మా రంగు నార్త్ వాళ్లంత ఫెయిర్‌గా ఉండదంతే. కానీ అది పెద్ద విషయమేమీ కాదు. సౌత్ నుంచి వచ్చే నటీనటులకు అన్ని భాషలపైనా అవగాహన ఉంటుంది. డైలాగులు చెప్పేటప్పుడు గ్లామర్ తప్పులు ఉన్నా.. భావోద్వేగాలను సరిగ్గా పండిస్తాం. అయినా.. నార్త్, సౌత్ అని వ్యత్యాసం చూడకూడదు. అందరూ భారతీయ నటీనటులే' అని అన్నారు. ఇక ప్రియమణి ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీ అయ్యారు. గతేడాది రెండు సూపర్ హిట్లు అందుకున్న ఆమె ప్రస్తుతం 'మైదాన్' కోసం ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. భారత దిగ్గజ ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీం జీవితం ఆధారంగా అమిత్‌శర్మ దీనిని తెరకెక్కించారు. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# టిల్లు స్క్వేర్..తరహాలో డిజె టిల్లు

**లిప్‌లాక్‌లతో కట్టిపడేసిన అనుపమ**

సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వర్ జంటగా నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ టిల్లు స్క్వేర్. 'డీజే టిల్లు' చిత్రంతో ఒక్కసారిగా సినీప్రియుల్లో భారీ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఆ సినిమాలో టిల్లుగా అతడు చేసిన అల్లరి అందర్నీ కడుపుబ్బా నవ్వించింది. దీంతో ఇప్పుడా పాత్రతో మరోమారు థియేటర్లలో నవ్వులు పూయించేందుకు 'టిల్లు స్క్వేర్' వచ్చేశాడు. ఈసారి ఇందులో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. టీజర్, ట్రైలర్లలో చూపించిన కంటెంట్ 'డీజే టిల్లు' తరహాలోనే వినోదాత్మకంగా ఉండటం.. విడుదలకు ముందే పాటలు కూడా మంచి ఆదరణ దక్కించుకోవడంతో అందరి దృష్టి ఈ సీక్వెల్‌పైనా పడింది. రాధిక (నేహాశెట్టి)తో పాత పంచాయితీ ముగిశాక టిల్లు (సిద్ధు జొన్నలగడ్డ) సొంతంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రారంభిస్తాడు. పాత గొడవలన్నీ మర్చిపోయి మళ్లీ తనదైన శైలిలో సరదాగా జీవితాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తుంటాడు. సరిగ్గా అప్పుడే అతని జీవితంలోకి లిల్లీ (అనుపమ పరమేశ్వరన్) అనే మరో అందమైన అమ్మాయి ప్రవేశిస్తుంది. వాళ్లిద్దరూ అనుకోకుండా ఓ పబ్‌లో కలుసుకుంటారు. ముందు టిల్లు ఆమెతో మాట కలుపుతాడు. అతడి మాటలు.. వ్యవహారశైలి నచ్చి ఆమె తనతో పెదవి కలుపుతుంది. అంతే.. అదే రాత్రి ఇద్దరూ ఒక్కటవుతారు. కట్ చేస్తే తెల్లారేసరికి గదిలో ఒక లెటర్ పెట్టి లిల్లీ అక్కడ్నుంచి వెళ్లిపోతుంది. కానీ, ఆ ఒక్క పూటలోనే ఆమెను మనసంతా నింపేసుకున్న టిల్లు ఆ ఆలోచనలతో పిచ్చివాడైపోతాడు. ఆమెను వెతికి పట్టుకోవడం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తాడు. ఈ క్రమంలో నెల తర్వాత లిల్లీ ఓ ఆస్పత్రిలో టిల్లుకు ఎదురుపడుతుంది. తను గర్భవతినని చెప్పడంతో టిల్లు షాకవుతాడు. ఆ తర్వాత తనని పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇంటికి తీసుకొస్తాడు. ఈలోపు మళ్లీ టిల్లు పుట్టినరోజు వస్తుంది. ఆరోజు లిల్లీ అతన్ని తన అపార్ట్‌మెంట్‌కు రావాలని కోరడంతో తను అక్కడికి వెళ్తాడు. తీరా చూస్తే అది రాధిక (నేహా శెట్టి) ఫ్లాట్. మరి అక్కడికి వెళ్లాక టిల్లుకు ఎదురైన సమస్య ఏంటి? రాధిక, లిల్లీకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? దుబాయ్ నుంచి వస్తున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ షేక్ మహబూబ్ (మురళీశర్మ)కు ఈ కథకు ఉన్న లింకేంటి? అతన్ని చంపాల్సిన మిషన్‌లోకి టిల్లు ఎందుకొచ్చాడు? అన్నది మిగతా కథ.





# మీ సినిమా హిట్ కొట్టడం ఖాయం

**పార్టీ ఇవ్వాల్సిందేనన్న రష్మిక మందన్నా**

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ట్రైలర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ట్రైలర్‌పై రష్మిక ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 'ఫ్యామిలీ స్టార్' చాలా బాగుంది. నాకు చాలా ఇష్టమైన విజయ్ దేవరకొండ, పరశురామ్.. 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఏప్రిల్ 5 కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మీరు తప్పకుండా హిట్ కొడతారు. హిట్ కొట్టిన తర్వాత నాకు పార్టీ కావాలని అంటూ రష్మిక పోస్ట్ పెట్టింది. కాగా దీనిపై విజయ్ రిప్లయ్ ఇస్తూ క్యూటెస్ట్ అంటూ పెట్టాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com